www.samasamajam.in

తెలంగాణ,
ఆంధ్రప్రదేశ్
గురు వారం
05 జనవరి, 2023
సంపుటి - 07,
సంచిక-227
పేజీలు - 4
వెల రూ. 5/-

సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం...

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: గోసుకొండ పృథ్వీరాజు ❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Vishakapatnam, Vijayawada, Ongole

రైతు సమస్యలపై ఇకముందు పోరాటం

ధరణితో సమస్యలు ఎదురవుతున్నాయి

- కాంగ్రెస్ సీనియర్లకు రేవంత్ పరోక్ష చురకలు
- పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే యత్నాలు ముఖ్యం
- కుటుంబ పాలన అంతమే లక్ష్యంగా పోరాటానికి పిలుపు
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఛార్జిషీట్ వేస్తాం
- భారత్‌జోడో యాత్ర సందేశాన్ని గడపడపకు తీసుకెళతాం
- కాంగ్రెస్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన పిసిసి చీఫ్ రేవంత్
- మరోమారు మొహం చాటేసిన కాంగ్రెస్ సీనియర్లు
- కాంగ్రెస్ ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్
- పరిమిత సంఖ్యలోనే చేపట్టాలని సూచన

హైదరాబాద్, జనవరి 4 (సమ సమాజం): ధరణితో లక్షలాది మంది రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఓటరు లిస్టులో కాంగ్రెస్ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తే వాటిని తిరిగి చేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ఛార్జిషీట్ విడుదల చేసి, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. నిపుణుల సూచనలతో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. 2003లో ఎలాంటి విపత్కర పరిస్థితులను ప్రజలు ఎదుర్కొన్నారో 2023లో కూడా అలాంటి పరిస్థితులే రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. అందరం కలిసికట్టుగా కష్టపడితే రాష్ట్రంలో కాంగ్రెస్ 3వ

24 గంటల కరెంట్‌పైన విమర్శలా

కాంగ్రెస్ విమర్శలు అర్థరహితం

సిద్దిపేట, జనవరి 4 (సమ సమాజం): అభివృద్ధి పనులను అడుగడుగునా అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీని పాతరేద్దామని అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాను విమర్శించడమంటే అంతకన్నా దారుణం మరోటి ఉండబోదన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఎప్పుడొస్తుందో రాదో అన్న పరిస్థితిని అధిగమించడం అంటే 3వ

బిఆర్ఎస్‌కు ఎపితో ఏం పని

బిజెపి నేత విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం,జనవరి 4 (సమ సమాజం): కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఉండాలి.. ఏపీలో ఎందుకని ప్రశ్నించారు. ఏపీలోకి బీఆర్ఎస్ రావడం కరెక్ట్ కాదన్నారు. ఆంధ్రులను ఎన్నో మాటలు అన్నారని.. తిట్టిపోశారని రాష్ట్ర విభజన కారకుడు కేసీఆర్ అని 3వ

పంత్‌కు మరింత మెరుగైన చికిత్స

ముంబైకి తరలించనున్నట్లు వెల్లడి

డెహ్రాడూన్, జనవరి 4 (సమ సమాజం): వికెట్ కీపర్ రిషబ్‌పంత్‌ని తదుపరి చికిత్స కోసం బుధవారం ముంబైకి తరలించాలన ఇనిర్ణయించాన్నారు. ఈ విషయాన్ని ఢిల్లీ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ (డిడిసిఎ) శ్యామ్ శర్మ 3వ

రెండో రోజూ కొనసాగిన మెట్రో ధర్నా

జీతాలు పెంచాలని టికెట్ సిబ్బంది డిమాండ్

హైదరాబాద్, జనవరి 4 (సమ సమాజం): జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ మెట్రో టికెటింగ్ సిబ్బంది చేపట్టిన ధర్నా రెండో రోజు కొనసాగింది. నాగోల్ మెట్రో ఆఫీస్ దగ్గర టికెటింగ్ సిబ్బంది ఆందోళన చేపట్టారు. మెట్రోలో తమకు ఉచిత ట్రావెలింగ్, వసతి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే తమ జీతం రూ. 11 వేల నుంచి రూ. 20 వేలకు 3వ

ఎమ్మెల్యేల ఎర కేసులో ప్రభుత్వం కీలక నిర్ణయం

సింగిల్ జడ్జి తీర్పుపై హైకోర్టులో సవాల్



హైదరాబాద్, జనవరి 4 (సమ సమాజం): ఎమ్మెల్యేల ఎర కేసులో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టులో ప్రభుత్వం అప్పీల్ దాఖలు చేసింది. ఎమ్మెల్యేల కేసుపై సిట్ దర్యాప్తు చేసి సీబీఐకి అప్పగించాలన్న సింగిల్ జడ్జి తీర్పును ప్రభుత్వం సవాల్ చేసింది. సింగిల్ జడ్జి పలు విషయాలను పరిగణనలోకి తీసుకోలేదని ప్రభుత్వం చెప్పింది. పరిధి దాటి ఆదేశాలు జారీ చేశారని వాపోయింది. ఈ కేసును సీబీఐకి ఇవ్వడానికి సీఎం మీడియా సమావేశాన్ని 3వ

పుస్తకరూపంలో పిటి.రెడ్డి జీవితచరిత్ర

ఎమ్మెల్సీ కవిత వెల్లడి

హైదరాబాద్, జనవరి 4 (సమ సమాజం): రాష్ట్రం గర్వించదగ్గ ప్రముఖ చిత్రకారుడు పిటి. రెడ్డి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కళనే తన జీవితంగా ఆయన జీవించారని ఆమె గుర్తు చేశారు. ఆయన జీవిత చరిత్రను పుస్తక రూపంలో తీసుకొస్తామన్నారు. ఆనాటి అందమైన కళాకృతులను వారి కూతురు అపురూపంగా కాపాడుకొస్తున్నారని కవిత చెప్పారు. పిటి. రెడ్డి 108వ జయంతి సందర్భంగా నారాయణగూడలోని పిటి. రెడ్డి గ్యాలరీని కవిత సందర్శించారు. పిటి రెడ్డికి నివాళులు అర్పించిన అనంతరం గ్యాలరీలోని చిత్రాలు, స్లుప్చర్ ఆర్ట్?ని ఆమె తిలకించారు. పిటి. రెడ్డి టెక్నిక్స్‌ని నేటి తరం కళాకారులు అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్సీ 3వ

ఎయిరిండియా విమానంలో అమానుషం

- మహిళా ప్రయాణికురాలిపై మూత్రవిసర్జన
- చర్యకు సిఫారసు చేసిన అధికారులు
- ఆలస్యంగా వెలుగలోకి వచ్చిన ఘటన

న్యూఢిల్లీ, జనవరి 4 (సమ సమాజం): ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నప్పటికీ, తాను సంస్కారహీనుడినని ఓ విమాన ప్రయాణికుడు రుజువు చేసుకున్నాడు. మద్యం మత్తులో ఉండి, బిజినెస్ క్లాస్‌లో ప్రయాణిస్తున్న ఓ మహిళపై మూత్ర విసర్జన చేసి అత్యంత అమానుషంగా ప్రవర్తించాడు. దీంతో ఎయిరిండియా ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేసి, ఆయనను 'నో ఫ్లై జాబితాలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఈ సంఘటన నవంబరు 26న జరిగినట్లు ఎయిరిండియా అధికారిని ఉటంకిస్తూ ఓ వార్తా 3వ

హైదరాబాద్‌లో మళ్లీ ఐటీ దాడుల కలకలం

ఎక్సెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌పై ఏకకాలంలో సోదాలు

హైదరాబాద్, జనవరి 4 (సమ సమాజం): హైదరాబాద్‌లో మళ్లీ ఐటీ దాడులు కలకలం రేపాయి. ఎక్సెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌పై ఏక కాలంలో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. గచ్చిబౌలిలోని ఎక్సెల్ గ్రూప్ కార్యాలయానికి బుధవారం ఉదయాన్నే చేరుకున్న ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా 18 చోట్ల ఏకకాలంలో ఐటీ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎక్సెల్ కంపెనీ కార్యకలాపాలు చెన్నై కేంద్రంగా దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఉదయం నుంచే దేశవ్యాప్తంగా ఏకకాలంలో 18 3వ

గంగారాం ఆస్పత్రిలో చేరిన సోనియా

న్యూఢిల్లీ, జనవరి 4 (సమ సమాజం): కాంగ్రెస్ పార్టీ మాజీ అధినేత్రి సోనియా గాంధీ ఇవాళ గంగా రామ్ హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. రొటీన్ చెకప్ కోసం ఆమె హాస్పిటల్ వెళ్లినట్లు తెలుస్తోంది. సోనియా కూతురు ప్రియాంకా గాంధీ వద్రా కూడా ఆమెతో ఉన్నారు. శ్వాసకోస ఇన్‌ఫెక్షన్‌తో సోనియా బాధపడుతున్నట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. మంగళవారం నుంచి సోనియా ఆరోగ్యం క్షీణించినట్లు సమాచారం ఉంది. దాని పక్కే జోడో యాత్ర మధ్యలో నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంకాలు.. ఢిల్లీకి వచ్చినట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్ర ప్రస్తుతం యూపీలోకి ఎంటరైన విషయం తెలిసిందే.

బిజెపిది కార్పోరేట్ విస్తరణ కాంక్ష !

పేదలను పట్టించుకోని మోడీ

ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శలు

నిజామాబాద్, జనవరి 4 (సమ సమాజం): ఎపిలో బిఆర్ఎస్ విస్తరణతో బిజెపిలో ఉలిక్కిపాటు మొదలయ్యిందని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. రెండు రాష్ట్రాల్లో 3వ

లిక్కర్ స్కామ్‌లో ప్రవీణ్ పేరు నమోదు

న్యూఢిల్లీ, జనవరి 4 (సమ సమాజం): ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో హైదరాబాదీ పేరు బయటకొచ్చింది. ఈడీ మెమోలో ప్రవీణ్ గొరకవి పేరు ప్రస్తావించింది. అతను సిఎ బుచ్చిబాబుకు సన్నిహితుడని తెలుస్తోంది. స్కాంలో నిధులు మళ్లించారని ఆయనపై ఈడీ అభియోగం నమోదు చేసింది. దుబాయ్ కంపెనీతో పాటు.. ఫైకంపెనీకి నిధుల మళ్లించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఫై కంపెనీ ఫౌండర్ గా ప్రవీణ్ ఉన్నారు. 3వ

సాగర్ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం

ప్రారంభించిన మంత్రిజగదీశ్ రెడ్డి

నల్గొండ, జనవరి 4 (సమ సమాజం): జిల్లాలోని నాగార్జున సాగర్ కమలానెహ్రూ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి జగదీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, డిఎంహెచ్ఓ ఏకే రావు, డీసీహెచ్ఎస్ మాతృనాయక్ పాల్గొన్నారు. అన్ని వసతులతో పాటు, 3వ

యువతిపై ఎలాంటి అత్యాచారం జరగలేదు

పోస్ట్‌మార్టమ్ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 4 (సమ సమాజం): ఢిల్లీలోని కాంజావాలాలో కారు ఈడ్చుకెళ్లడంతో ప్రాణాలు కోల్పోయిన 20 ఏండ్ల యువతిపై ఎలాంటి అత్యాచారం జరగలేదని పోస్ట్‌మార్టమ్నివేదికవెల్లడించింది. యువతిపై అత్యాచారం చేసి చంపారని స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. అయితే ఆమెపై ఎలాంటి అత్యాచారం 3వ

కాశీ నుంచి దిబ్రూగఢ్ వరకు నౌకాయానం

- జలయాన టూరిజం చేపట్టిన కేంద్రపర్యాటక శాఖ
- 4వేల కిలోమీటర్ల సుదీర్ఘ క్రూయిజ్ ప్రయాణం
- 13న ప్రారంభించనున్న ప్రధాని మోడీ

దిబ్రూగఢ్ వరకు 4 వేల కిలోమీటర్ల సుదీర్ఘ రివర్ క్రూయిజ్ నదీ జల నౌకా ప్రయాణంను ఏర్పాటు చేయబోతోంది. ఈ విలాసవంతమైన నౌకా ప్రయాణాన్ని జనవరి 13న ప్రధాని నరేంద్ర మోడీ పచ్చజెండా ఊపి ప్రారంభించ నున్నారు. 50 రోజుల పాటు 27 నదుల గుండా ఈ లగ్జరీ క్రూయిజ్ సాగనుంది. అంతేకాకుండా ఈ 3వ

న్యూఢిల్లీ, జనవరి 4 (సమ సమాజం):

సంపాదకీయం

పక్కా ఓటరు కార్డు విధానం వచ్చేనా ?

ఓటరుకార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలన్న ఆదేశాలు పక్కాగా అమలు కావడం లేదు. పాన్ కార్డుకు ఆధార్ అనుసందానం తప్పనిసరి చేసినా దీనిపై మాత్రం ఎందుకనో తాత్సారం చేస్తున్నారు. ఓటును మార్చుకోవడం, అడ్రస్ మార్చడం తదితర విషయాల్లో ఎన్నికల సంఘం ఎందుకనో పక్కా విధానం అమలు చేయడం లేదు. అలాగే ఓటుకు కూడా పక్కాగా ఆధార్‌లాగా నంబర్ కేటాయిస్తే అవకతవకలకుఅస్కారం ఉండబోదు. ఈ విషయంలో ఎన్నికల సంఘం ఆలోచనచేయాలి. ప్రతిఏటా ఓటర్ల జాబితా సవరణ జరుగుతున్నా పక్కాగా జాబితా మాత్రం ఉండడం లేదు. సరైన వివరాలు క్రోడీకరించడం లేదు. అడ్రస్ తప్పులు, పేర్ల తప్పుల తడకలు జాబితాలో కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకున్నా, ఆధార్ లాంటి పక్కా సమాచార వ్యవస్థ వచ్చినా ఓటరు నమోదు బ్రహ్మపదార్థంగా ఎందుకు మారుతోందో ఎన్నికల సంఘం అధ్యయనం చేయాలి. ప్రజా స్వామ్యంలో ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ప్రతి పౌరుడు బాధ్యతగా స్వీకరించేలా చేయాలి. ప్రచారాలకు తోడు పటిష్ట చట్టం ద్వారా మాత్రమే దీనిని సాధించగలం. ఇందుకు ఆధునిక సాంకేతికను జోడించి పక్కా ఓటరు జాబితా కోసం కేంద్ర ఎన్నికల సంఘం విప్లవాత్మక నిర్ణయాలకు అడుగేయాలి. అప్పుడే ఫలితం ఉంటుందని గమనించాలి. ఏటా ఓటర్ల నమోదు పేరుతో కోట్లాది రూపాయలు ఎందుకు వృధా చేస్తున్నారో ఆలోచన చేయాలి. దేశ వ్యాప్తంగా ఏటా తంతు మాదిరిగా సాగుతుందే తప్ప పక్కా సమాచారంతో సాగడం లేదని గతానుభవాసలు ఐట్టి తెలుస్తోంది. ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఓటును నమోదు చేసుకునే విధంగా వ్యవస్థను ఎందుకు రూపొందించడం లేదో ఇసి అధ్యయనం చేయాలి. ప్రజలకు సులువుగా ఓటు నమోదు చేసుకునే తరహా విధానాలు రావాలి. ఓటు లేదన్న ఆరోపణలు రాకుండా చూడాలి. ఇలాంటి అవకతవకలకు అడ్డుకట్ట వేయలేమా అన్నది ఆలోచన చేయాలి. కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన, స్థానికం గా లేని ఓటర్ల పేర్ల తొలగింపు, చిరునామా, పేర్లతో తప్పిదాలు, ఇతర అంశాల సవరణకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను ఏటా అధికారులు పరిశీలిస్తున్నారు. ఎందుకు ఇలా జరుగుతుందో తెలియడం లేదు. ఎందుకు ఇలా కొనసాగిస్తున్నారో తెలుసుకోవడం లేదు. ఇలాంటి తప్పదాలు లేకుండా పక్కా జాబితా రూపొందించే ప్రక్రియ సాగడం లేదు. అందుకే ఎన్నికల సమయంలో జాబితాలో తమ పేరు లేదన్న ఆరోపణలు తప్పడం లేదు. బూతు వద్దకు వెళ్లాక కానీ తమ ఓటు ఉండడం లేదని తెలియడం లేదు. ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. అయితే ఇదంతా ఆన్‌లైన్‌లో లేదా తప్పనిసరిగా జరగాల్సిన కార్యక్రమం. ఎవరికి వారు ఓటు నమోదు చేయించు కునే వ్యవస్థ ఉండాలి. ఏటా ఓ కార్యక్రమం నిర్వహించడం అన్నది పోవాలి. భవిష్యత్‌లో ఎలాంటి ఎన్నికలు వచ్చినా చిన్న పొరపాటుకు తావులేకుండా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఏటా ప్రకటించడం..అందుకు అనుగుణంగా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితాగా వస్తోంది. అలాగే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో సవరించిన జాబితాకు తుది మెరుగులు దిద్దుతుంటారు. 2014 సాధారణ ఎన్నికలకు ముందు ఆ తర్వాత కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనాభాకు సరాసరి ఓటర్లు ఉన్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో రంగంలోకి దిగిన ఎన్నికల సంఘం బోగస్ ఓటర్ల ఏరివేతకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే 2017సెప్టెంబర్‌లో ఐఆర్‌ఈఆర్ పేరిట స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఓటర్ల జాబితా సవరణకు శ్రీకారం చుట్టారు. అయితే ఇకపై ఎక్కడా కూడా బోగస్ ఓటర్ల నమోదుకు తావులేకుండా ఎన్నికల సంఘం పకడ్బందీ ప్రణాళికతో ఓటరు జాబితాను సిద్ధం చేస్తోందని వెల్లడించింది. ఈసారి ఒక్క బోగస్ ఓటు కూడా లేకుండా

పకడ్బందీ చర్యలు చేపట్టామని ప్రకటించారు. బోగస్ ఓటర్లను గుర్తించేందుకు ఇప్పటికే అత్యాధునిక పద్ధతుల్లో ట్యాబ్‌ల ద్వారా ఇంటినంబర్లను జియో ట్యాగింగ్‌తో అనుసంధానం చేశారు. ప్రతి ఇంట్లో నివసించే ఓటర్ల నంబర్లు, ఫొటోలు, పరిశీలించి తప్పిదాల ను సరిదిద్దారు. శాశ్వత నివాసం లేకపోయినా, చనిపోయినా, వలస పోయిన ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సహకారంతో బూత్‌స్థాయిలో బోగస్ ఓటర్లను గుర్తించి ఏరివేయడంతో పాటు ముసాయిదా ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి అర్హులైన ఓటర్లకు జాబితాలో స్థానం కల్పించి తుది జాబితాను ప్రకటిస్తేనే ఓటర్ల సంఖ్య పక్కాగా తేలుతుంది. అయితే ఇంత పక్కాగా చేసినా పోలింగ్ బూత్ వద్దకు వెళ్లాక నా ఓటు లేదన్న ఫిర్యాదు లేకుండా చేయగలరా అన్నది ఆలోచన చేయాలి. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి నమోదును, డిలిట్‌ను పక్కాగా చేస్తే తప్ప ఈ వ్యవహారం కొలిక్కిరాదు. రాజకీయ నేతల ప్రమేయం లేకుండా నమోదు సాగాలి. ఫలనా వారు ఫలానా పార్టీ వారు కనుక..అన్న ఆలోచనతో తొలగింపులు సాగకుండా చూడాలి. పక్కా సమాచారం సేకరణ అన్నది ఆధార్‌తో లంకె చేయాలి. లేదా ఆధార్ లాంటి వ్యవస్థను రూపొందించి ఓటు నమోదు చేయాలి. ఓటు వేయడమన్నది బాధ్యతను చేయాలి. ఎందుకు ఓటు వేయాలన్న నిర్లిప్తత రాకుండా చేయాలి. ఓటు వేయడం విధిగా చేయాలి. అలాగే ఆధార్‌లాగా ఓటరు కార్డుకు పర్మినెంట్ నంబర్ కేటాయించాలి. అప్పుడు అవకతవకలకు అస్కారం ఉండదు.

వృద్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

లాబాటలో సహకార బ్యాంకులు

వ్యవసాయానికి పెద్దపీట వేసిని కెసిఆర్■డిసిసిబి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎర్రబెల్లి

హనుమకొండ, జనవరి 4 (సమ సమాజం): రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాల వల్ల జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బ్యాంక్ పాలకవర్గం తీసుకుంటున్న చర్యల వల్ల బ్యాంక్ లాభాల బాటలో పయనిస్తూ అనేక అవార్డులను పొందుతుందని వెల్లడించారు. బుధవారం వరంగల్ డీసీసీబీ బ్యాంక్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి మాట్లాడారు. ' గతంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉండేది. రుణాల చెల్లింపులో ఇబ్బందులు పడేది.సీఎం కేసీఆర్ నాయకత్వంలో కరెంట్ ఫుల్ ఉంటుంది. బావుల్లో నీరు ఉంటుంది.గతంలో వేసిన బోర్లు కూడా ఇపుడు నీరు పోస్తున్నాయి.కాళేశ్వరం, దేవాదుల వల్ల చెరువులు, కుంటలు కళకళలాడుతున్నాయి. రైతు బంధు ద్వారా పెట్టుబడి అందుతుంది . రైతులంతా సంతోషంగా ఉన్నారని' పేర్కొన్నారు. వరంగల్ బ్యాంక్ రైతు కుటుంబాలకు అన్ని విధాల లోన్స్ ఇవ్వడం శుభపరిణామని అన్నారు.బ్యాంక్ రాష్ట్రంలో నెంబర్ వన్ బ్యాంకుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సభ్యులు సేవా భావంతో పని చేసినప్పుడే రాజకీయ భవిష్యత్ ఉంటుందని వివరించారు.బ్యాంక్ అభివృద్ధి కోసం ఎక్కడా రాజీ పడకుండా పని చేసినందుకు సభ్యులను, బ్యాంక్ సిబ్బందిని అభినందించారు. బ్యాంక్ మీద నమ్మకం కుదిరితే డిపాజిట్లు వస్తాయని తెలిపారు. దళిత బంధు మొత్తం బ్యాంక్‌లో డిపాజిట్ చేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలో సాగు నీరు సమృద్ధిగా లభిస్తుందన్నారు. బ్యాంక్ ద్వారా రైతులకు నేరుగా సేవ చేసే అవకాశం ఉందన్నారు.సహకార సంఘాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. చిరు వ్యాపారులకు లోన్లు ఇచ్చి వారి అభివృద్ధికి సహకరించాలని సూచించారు. చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రైతు రుణ విమోచనా కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, బ్యాంక్ డైరెక్టర్లు, రైతు సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

యాదాద్రిని దర్శించుకున్న రాచకొండ సిపి

ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దేవేంద్రసింగ్

యాదాద్రి, జనవరి 4 (సమ సమాజం): రాచకొండ సీపీ దేవేంద్రసింగ్ చౌహాన్ బుధవారం యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్నారు. సీపీగా బాధ్యతలు తీసుకున్న అనంతరం మొట్టమొదటిసారిగా ఆలయాన్ని సందర్శించి, పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు . ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి దేవాలయాన్ని అద్భుతంగా పునర్నిర్మాణం చేశారని ప్రశంసించారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు పోలీస్ శాఖ తరుపున చేస్తామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు దేవాదాయ అధికారులు, పోలీసు అధికారులతో భక్తులకు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. యాదాద్రి ప్రాంతంలో శాంతిభద్రతలు పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాచకొండ కమిషనర్ పరిధిలోని ప్రజలకు సేవలందించేందుకు ఆ లక్ష్మీనరసింహ స్వామి తనకు బాధితులు అప్పగించారని, స్వామి కృప వల్ల శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేస్తానని అన్నారు.

దివ్యాంగుల సంక్షేమ శాఖ బడ్జెట్ రూ. 83 కోట్లకు పెంపు

లూయిస్ బ్రెయిలి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన కొప్పుల

హైదరాబాద్, జనవరి 4 (సమ సమాజం): ముఖ్యమంత్రి కేసీఆర్ మానవతా కోణంలో దివ్యాంగుల సంక్షేమానికి కోట్లాది నిధులు ఖర్చు చేస్తుందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ బడ్జెట్‌ను రూ. 20 కోట్ల నుంచి రూ. 83 కోట్లకు పెంచారని వెల్లడించారు.లూయిస్ బ్రెయిలి జయంతి సందర్భంగా హైదరాబాద్ మలక్ పేట దివ్యాంగుల సహకార సంస్థ కార్యాలయంలో అత్యంత ఎత్తయినా లూయిస్ బ్రెయిలి తొమ్మిది అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలి అని పేర్కొన్నారు. కంటి చూపు లేని వారికి లిపిని అందించిన ఘనత లూయిస్ బ్రెయిలికి దక్కిందన్నారు. ఆత్మవిశ్వాసం, పట్టుదలతో తన అంధత్వాన్ని జయించాడని, అంధుల కోసం బ్రెయిలి లిపిని రూపొందించారాని చెప్పారు. ఏ రాష్ట్రం లో లేని విధంగా దివ్యాంగులకు మూడు వేల రూపాయలు పెన్షన్ అందిస్తూ న్నామని చెప్పారు.రాష్ట్రంలోని 5 లక్షల 51 వేల మంది దివ్యాంగులకు సంవత్సరానికి రూ. 2000 కోట్లను ఖర్చు చేస్తుందన్నారు. దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా ఉమ్మడి పాలనలో 30 శాతం సబ్సిడీతో మాత్రమే సహాయ ఉపకరణాలు అందేవని, నేడు వందశాతం సబ్సిడీతో ఉచితంగా అనేక సహాయ ఉపకరణాలను అందిస్తున్నామని తెలిపారు. పలువురు అంధ విద్యార్థులు, ఉద్యోగులను మంత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహామూద్ అలీ, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కే వాసుదేవ రెడ్డి, దివ్యాంగుల సహకార సంస్థ జేఎండీ శైలజ, జీఎం ప్రభంజన్ రావుతో పాటు పలువురు వికలాంగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐదురోజుల్లోనే భ్రమణం పూర్తిచేస్తున్నగ్రహం

కొత్త గ్రహాన్ని కనుగొన్న క్వీన్‌లాండ్స్ పరిశోధకులు

న్యూఢిల్లీ, జనవరి 4 (సమ సమాజం): సంవత్సర కాలం పూర్తయిన తరువాత తెలుగునామ సంవత్సరం ' ఉగాది ' వస్తుంది. అంతా ఎంతో ఉత్సాహంగా ఉగాది పండుగ చేసుకుంటారు. భూమి సూర్యుని చుట్టూ ఒకసారి తిరగడానికి 365 రోజులు 5 గంటలు 59 నిమిషాలు 16 సెకండ్లు పడుతుంది. ఇలా ఒక భ్రమణం పూర్తయిన తర్వాత ఒక సంవత్సరం పూర్తవుతుంది. మళ్లీ భ్రమణం మొదలైనపుడు ఉగాది పర్వదినంగా జరుపుకుంటారు. కానీ ఓ గ్రహానికి ఐదు రోజులకోసారి ఉగాది వస్తుంది..! ఇది ఓ కొత్తగ్రహంలో జరిగే తంతు. ఈ కొత్త గ్రహాన్ని సదరన్ క్వీన్స్‌లాండ్ విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్లు కనుగొన్నారు. తాజాగా ఈ పరిశోధన వివరాలను జర్నల్‌లో ప్రచురించారు. అమెరికాలోని నాసాకు చెందిన ట్రాన్సిటింగ్ ఎక్సోప్లానెట్ సర్వే శాటిలైట్ అందజేసిన సమాచారాన్ని వినియోగించుకుని ఈ గ్రహాన్ని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ గ్రహం 1.95 బిలియన్ సంవత్సరాల పూర్వం నుంచి ఉంది... సదరన్ క్వీన్స్‌లాండ్ విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్లు ఈ కొత్త గ్రహాన్ని గుర్తించారు. ఈ గ్రహం కేవలం ఐదు రోజుల్లోనే నక్షత్రం చుట్టూ ఒకసారి భ్రమణం పూర్తి చేస్తున్నట్లు తెలుసుకున్నారు. అంటే ఈ గ్రహంలో ఒక సంవత్సరం అంటే మనకు ఐదు రోజులు అన్నమాట ! గురు గ్రహం కన్నా మూడు రెట్లు పెద్దదైన ఈ కొత్త గ్రహం మన భూమికి దాదాపు 530 కాంతి సంవత్సరాల దూరంలో ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇది వేగంగా తిరుగుతున్న మరుగుజ్జు నక్షత్రం చుట్టూ తిరుగుతోందని పేర్కొన్నారు. ఇది 1.95 బిలియన్ సంవత్సరాల పూర్వం నుంచి ఉందని అంచనా వేశారు. దీని ఉపరితల ఉష్ణోగ్రత 6,700 నుంచి 6,800 కెల్విన్ వరకు ఉంటుందని శాస్త్రవేత్తలు వివరించారు.

కవితకు లిక్కర్ వ్యాపారంతో పనేంటి

కోదండరామ్ ఘాటు విమర్శలు

హైదరాబాద్, జనవరి 4 (సమ సమాజం): సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితపై టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కవితకు లిక్కర్ వ్యాపారంతో పనేంటని ప్రశ్నించారు. ఆమెకు ఈ వ్యాపారలెందుకని అన్నారు. దీంతో తెలంగాణ పరువు పోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో పోటీచేస్తామని స్పష్టం చేశారు. నీళ్ళు, నిధులు, నియామకాల ఆకాంక్ష ఇంకా నెరవేరలేదన్నారు. తన అస్తిత్వం తప్పితే.. తెలంగాణ అస్తిత్వాన్ని కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఆందోళనలు చేస్తే అరెస్టులు చేసి.. ఢిల్లీకి వెళ్లి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా కేసీఆర్ అవినీతిని ఎండగడుతామని తెలిపారు. జనవరి 30న ఢిల్లీలో సెమినార్, 31న విభజన హామీలపై ఆందోళన చేస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నిరంకుశంగా వ్యవహరిస్తున్న కెసిఆర్ దేశానికి తప్పుడు చిత్రం చూపుతున్నారని మండిపడ్డారు.

నిర్వాసితులకు అండగా కోర్టు తీర్పు

పరిహారం చెల్లించనందుకు కలెక్టరేట్ ఆస్తుల జప్తుకు ఆదేశాలు

నిజామాబాద్, జనవరి 4 (సమ సమాజం): ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు అండగా నిజామాబాద్ జిల్లా అదనపు జడ్జి శ్రీనివాస్ రావు తీర్పు వెలువరించారు. బాల్కొండ ప్రాంత రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వని కారణంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆస్తులను జప్తు చేయాలని సంచలన తీర్పు వెల్లడించారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన బాల్కొండ ప్రాంత రైతులు తమకు నష్ట పరిహారం ఇవ్వాలని 2012 ఆగస్టు 13వ తేదీన నిజామాబాద్ కోర్టును ఆశ్రయించారు. బాధితులకు రూ.62,85,180 నష్టపరిహారం చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే 24 అక్టోబర్ 2019లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రూ.51,13,350 మాత్రమే అధికారులు జమ చేశారు. తిరిగి బాధితులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పును అమలు చేయనందున జిల్లా కలెక్టరేట్ ఆస్తులను జప్తు చేయాలని నిజామాబాద్ జిల్లా అదనపు జడ్జి శ్రీనివాసరావు తీర్పునిచ్చారు.

క్రీడలు,సాంస్కృతిక రంగాల్లో యువతకు ప్రోత్సాహం

యువజనోత్సవాల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, జనవరి 4 (సమ సమాజం): యువతను క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పశు సంవర్ధక , సినిమాటోగ్రఫి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జింఖాన గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన యువజనోత్సవాలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పాశ్చాత్య సంస్కృతి బారినపడి భవిష్యత్ ను అంధకారం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలలో రాణించాలని అం దుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందంజలో ఉందని, క్రీడా, సాంస్కృతిక రంగాల్లోనూ ముందంజలో యువతను ప్రోత్సహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. క్రీడా, సాంస్కృతిక రంగాలను బలోపేతం చేసేందుకు జిల్లాస్థాయిల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేపట్టిందన్నారు.ఏ దేశంలో లేని విధంగా ఇండియాలో ఉన్న సంస్కృతి , సంప్రదాయాలు గొప్పవని అన్నారు. మనం ఏ స్థాయిలో ఉన్న తల్లిదండ్రులను, గురువులను మరిచపోరాదని సూచించారు. విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ ను చాటి తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని కోరారు.

కంటి వెలుగు పేదలకు వరం లాంటిది

ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్

హైదరాబాద్, జనవరి 4 (సమ సమాజం):కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరం లాంటిదని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. పేదలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రజల తరఫున సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలోని బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌తో కలిసి ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మీడియాతో మాట్లాడారు. కంటి వెలుగుకు సీఎం కేసీఆర్ రూ.200 కోట్లు కేటాయించడం గొప్ప విషయం అన్నారు. ఇప్పటికే 55 లక్షల కళ్లద్దాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ కార్యకర్తలంతా కంటి వెలుగు కార్యక్రామన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వం కావాలని, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం మోడల్‌ను దేశ ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. మేధావులు, తటస్థులు బీఆర్ఎస్‌పై చర్చించుకుంటున్నారని వెల్లడించారు. దేశంలో గుణాత్మక మార్పు రావాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. బండి సంజయ్ రాష్ట్రానికి పైసా పనికొచ్చే పని చేయలేదని విమర్శించారు. విభజన హామీలు అమలు చేయాలని తాము పార్లమెంటులో పోరాడుతుంటే.. రాష్ట్ర బీజేపీ ఎంపీలు వెకిలి నవ్వులు నవ్వారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలను పట్టించుకోలేదని చెప్పారు. సీఎం కేసీఆర్ వల్లే రాష్ట్రంలో గ్రామస్వరాజ్యం వచ్చిందన్నారు. మోదీ సర్కార్ దున్నపోతుపై వానపడ్డట్లు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

వైకుంఠద్వార దర్శనం టోకెన్లు కుదింపు

కేంద్రాల సంఖ్యకూడా తగ్గింపు

తిరుపతి, జనవరి 4 (సమ సమాజం): తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి టోకెన్ల జారీ కేంద్రాల సంఖ్యను కుదించారు. తిరుపతిలో ఏర్పాటుచేసిన తొమ్మిది కేంద్రాల్లో రోజువారిగా టోకెన్లు గత నెల 31 నుంచి జారీ చేస్తున్నారు. టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతి ఇస్తున్నారు.అయితే బుధవారం నుంచి నాలుగు కేంద్రాల్లో మాత్రమే ఈ టోకెన్లు జారీ చేస్తున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. అలిపిరి భూదేవి కాంప్లెక్స్, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల శ్రీనివాసం, రైల్వే స్టేషన్ ఎదురుగా గల విష్ణునివాసం, రైల్వే స్టేషన్ వెనుక వైపు గల 2వ సత్రం (గోవిందరాజస్వామి సత్రాలు)కేంద్రాల్లో వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు జారీ చేస్తామని తెలిపారు. . భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.13 కోట్లు తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 71,924 మంది భక్తులు దర్శించుకోగా,15,771 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.13 కోట్లు వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు.

నీటిఎద్దడి లేని రాష్ట్రంగా తెలంగాణ

చివరి భూమి వరకూ నీరందించాలి

రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూడాలి

అధికారులతో సమీక్షలో మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, జనవరి 4 (సమ సమాజం): నీటి ఎద్దడి లేని రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి సాధించిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లాలోని 11 మండలాల్లో 1,31,768 ఎకరాల విస్తీర్ణంతో ఉన్న కాకతీయ కాలువ ద్వారా సాగు నీటిని రెండు పంటలకు అందిస్తున్నారని తెలిపారు. నీటి విడుదల సమయంలోరైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, గుత్తేదారులతో జిల్లాస్థాయి ఇరిగేషన్ సలహా బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షతన వహించిన మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా రైతాంగానికి యాసంగిలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తిచేయాలన్నారు. పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరించే గుత్తేదారులపై కఠనంగా వ్యవహరించాలని ఆదేశించారు. కెనాల్ నిర్మాణ పనులలో ఎదురయ్యే భూసంబంధిత, ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తు న్నామని పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న కెనాల్, ప్రాజెక్టుల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోని, చెరువులు, కుంటలు నీటితో జలకళను సంతరించుకోవాలని తెలిపారు. జిల్లాలో 23 చెక్ డ్యాంల నిర్మాణాలను చేపట్టగా 90శాతం కంటే ఎక్కువ పనులను ఇప్పటికే పూర్తిచేసారని వెల్లడించారు. యాసంగిలో చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నీరు అవసరం ఉన్నచోట ఓటిలను ఏర్పాటు చేసి నీటిని తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మానకొండూర్, చొప్పదండి , హుస్నాబాద్ నియోజకవర్గాలలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు చెప్పారు. అసంపూర్తిగా ఉన్న కెనాల్, ప్రాజెక్టుల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి చెరువులు, కుంటలు నింపాలని తెలిపారు. పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరిచే గుత్తేదారులపై కఠనంగా వ్యవహరించాలని గంగుల ఆదేశించారు. రాష్ట్రంలో ఆయిల్ కు మంచి డిమాండ్ ఉన్నందున అయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 95 వేల కోట్ల రూపాయల ఆయిల్ ను మనం ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని మంత్రి చెప్పారు. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం కంటే మనమే సాగుచేసుకుంటే మంచిదన్నారు. వరిపంట కన్నా... 60-, 70 శాతం లాభం ఆయిల్ ఫామ్ లో వస్తుందని గంగుల తెలిపారు. ఈ పంటపై అవగాహన పెంచుకోవాలని రైతులకు మంత్రి సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, మానకొండూర్, చొప్పదండి, హుస్నాబాద్ శాసనసభ్యులు రసమయి బాల

24 గంటల కరెంట్‌పైన విమర్శలా

(మొదటి పేజీ తరువాయి) విప్లవాత్మకమైన ప్రగతి అన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే కరెంట్ కోతలు, మంచినీళ్ల బాధలు తప్ప రాష్ట్ర ప్రజలకు వారు చేసిందేమీ లేదని విమర్శించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత 24 గంటల పాటు ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ప్రారంభం, మిషన్ భగీరథ, కాకతీయ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతు పెట్టుబడికి ఏడాదికి రూ. 8 వేలు అందిస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుపడుతోందని ఆయన విమర్శించారు. అందుకే ఆ పార్టీని భూస్థాపితం చేసేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యతిరేకి అయిన సీపీఎంతో జేఏసీ చైర్మన్ కోదండరాం చెట్టాపట్టాలు వేసుకోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

రెండో రోజూ కొనసాగిన మెట్రో ధర్నా

(మొదటి పేజీ తరువాయి) పెంచాలంటున్నారు. తమ వేతనాలు పెంచాలంటూ మంగళవారం కూడా మెట్రో రైల్ టికెటింగ్ సిబ్బంది అమీర్ పేట్ మెట్రోస్టేషన్ లో నిరసన చేపట్టారు. తమకు జీతాలు పెంచాలని మెట్రో ప్రాజెక్ట్ లో పని చేస్తున్న దాదాపు 300 మంది ఉద్యోగులు డిమాండ్ చేశారు. మెట్రోస్టేషన్స్ లో టికెటింగ్, మెయింటెనెన్స్ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు 5 ఏళ్లుగా జీతాలు పెంచడం లేదంటూ నిరసన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో బతుకు కష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగుల విషయంలోనూ తమకు చాలా సమస్యలు ఉన్నాయని ఆరోపించారు. ఒకరు ఉద్యోగం చేస్తుంటే మరో రిలీవర్ సరైన సమయానికి రాకపోయినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం భోజనం చేయడానికి కూడా సమయం ఇవ్వడం లేదన్నారు. మరోవైపు మెట్రో కాంట్రాక్టు సిబ్బంది ఆందోళనలపై కాంట్రాక్ట్ ఏజెన్సీ సంస్థ కియోలిస్ స్పందించింది. కొంతమంది కాంట్రాక్ట్ ఉద్యోగులు విధులు బహిష్కరించి.. హైదరాబాద్ మెట్రో ట్రైన్ కార్యకలాపాలకు అవాంతరాలు కలిగించారని హెచ్ఎంఆర్ మేనేజ్‌మెంట్ ఆరోపించింది. మెట్రోట్రైన్ ప్రయాణికులకు అసౌకర్యం కలిగించారని పేర్కొంది. సిబ్బందికి తగిన వసతులు, ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపింది. మెట్రో ట్రైన్ కార్యకలాపాలు నిర్దేశిత సమయానికే నడుస్తున్నాయని తెలిపింది. మెట్రో టికెటింగ్ సిబ్బందితో కియోలిస్ ఏజెన్సీ ప్రతినిధులు చర్చలు జరిపారు. అమీర్ పేట మెట్రో స్టేషన్ లో ఐదుగురు టికెటింగ్ సిబ్బందితో చర్చలు నిర్వహించారు. వేతనాల పెంపుపై ఉన్నతాధికారులతో చర్చించి చెబుతామని నిర్వాహకులు తెలిపారు. దీంతో ధర్నాను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు. అయితే స్పష్టమైన హామీ వచ్చేవరకు విధులకు హాజరుకామని టికెటింగ్ సిబ్బంది స్పష్టం చేశారు.

బిజెపిది కార్పోరేట్ విస్తరణ కాంక్ష !

(మొదటి పేజీ తరువాయి) మొదలయ్యిందన్నారు. రాజ్యవిస్తరణ బిజెపి నేతలకు వణుకు కాంక్షలో పడ్డ బిజెపి..దాని నేతలు ప్రజలను ప్రజా సమస్యలను విస్మరించారని బిఆర్ఎస్ నేత అన్నారు. అందుకే కెసిఆర్ నాయకత్వంవైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. సమస్యలను పక్కన పెట్టి.. విస్తరణ వాదాన్ని ముందుకు తీసుకుని వస్తున్నారని అన్నారు. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. నినాదాలతో ప్రధాని మోడీ ఊదర గొట్టడం అలవాటు చేసుకున్నారు. కేవలం రాష్ట్రాలను కబళించడమే దాని లక్ష్యంగా ఉందని మండిపడ్డారు.. ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా కేవలం కార్పోరేటీకరణ లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకాలను నిర్లజ్జగా కొనసాగిస్తున్నారు. ధరల తగ్గింపు, విద్య,ఉద్యోగం, వైద్యం వంటి విషయా ల్లో శ్రద్ధ కానరావడం లేదన్నారు. ఆదానీ అంబానీల వ్యాపారాలకు ప్రభుత్వం వత్తాసు పలుకు తోంది. భారీ లక్ష్యాలను ప్రకటించి వాటి వెనక గోతులు తీస్తున్నారు. ఎపిలో గంగవరం పోర్టు, కృష్ణపట్నం పోర్టులను ఆదానికి కట్టబెట్టారు. రాజధాని అమరావతి పై నోరు మెదపడం లేదు. తాను పునాదిరాయి వేసిన అమరావతికే దిక్కులేకుండా చేస్తున్నా పట్టించు కోవడం లేదు. విభజన తరవాత తెలంగాణకు ఒరగబెట్టింది శూన్యం అన్నారు. కేంద్రంలో ఎనిమిదిన్నరేళ్లుగా అధికారం వెలగబెడుతున్న ప్రభుత్వం చేసిందేమిటి..? జిఎస్టీ, నోట్లరద్దు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలతో ప్రజలను బిచ్చగాళ్లుగా తయారు చేశారని మండిపడ్డారు. బిజెపి పాలనలో సామాన్యులు అడుక్కునే స్థితికి తీసుకుని వచ్చారు. పేదలు మరింత పేదవారు అయ్యారు. ధరలు పెరిగిపోతున్నాయి. డాలర్ విలువ అమాంతంగా పెరిగిపోతోంది. దిగుమతులు, ఎగుమతుల మధ్య వ్యత్యాసం ఉండడం లేదన్నారు.అన్నదాతలు రోడ్డెక్కుతున్నా పట్టింపు లేదు. కనీస మద్దతు ధరలు గంగలో కలిపారు. మేకిన్ ఇండియా అంటూ ఊదర గొట్టి ఇప్పుడా ఊసే లేకుండా చేశారని జీవన్ రెడ్డి అన్నారు. పెట్టుబడులు, తయారీ, రూపకల్పన, నవకల్పన వంటి అనేక మాటలు చెప్పారు. ప్రపంచ ఎగుమతి కేంద్రం గా మారి చైనాను పక్కకు నెట్టాలన్నది ప్రకటిత లక్ష్యంగా చెప్పారు. ఎగుమతుల్లో పోటీ ఎక్కడా కానరావడం లేదన్నారు. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ప్రజలకు ధరలు అందుబాటులో లేవని ఆయన అన్నారు. గుజరాత్ ఆదర్శ నమూనాను దేశమంతటా అమలు జరుపుతానంటూ గద్దె నెక్కిన మోడీ చేసిందేమిటో చెప్పాలని అన్నారు. సంస్కరణల పేరుతో మొదటికే మోసం తెస్తున్నారని జనానికి అర్థం అయ్యింది. కరోనా కాలంలో ప్రజలకోసం...వారి సంక్షేమానికి ఖర్చు పెట్టేందుకు చేతులు రాని మోడీకి.. కార్పొరేట్లకు దాదాపు రెండు లక్షల కోట్ల మేర కట్టపెట్టారు. బ్యాంకులు దివాళా తీసినా..బడా నేతలు లక్షల కోట్లు ఎగవేసి పారిపోయినా చడీచప్పుడు లేదన్నారు.

యువతిపై ఎలాంటి అత్యాచారం జరగలేదు

(మొదటి పేజీ తరువాయి) జరగలేదని, అదే విషయం పోస్టుమార్టం నివేదికలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. కాగా, శవపరీక్షలో మరిన్ని భయానక విషయాలు వెల్లడయ్యాయి. అంజలి శరీరంపై 40కి పైగా గాయాలు ఉన్నట్లు పోస్టుమార్టం రిపోర్ట్‌లో తేలింది. యువతి శరీరం వెనుక భాగం ఛిద్రమైందని, దీంతో పక్కటెముకలు బయటకు వచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. తలభాగం తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నాయి. వెన్నెముక, కాళ్లకు గాయాలయ్యాయి. ప్రమాదంతో షాక్‌కు గురవడం, తీవ్ర రక్తస్రావం వల్లే అంజలి మృతి చెందిందని పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. ఈ నెల 1న తెల్లవారుజామున ఢిల్లీ శివారులోని కాంజావాల్ ప్రాంతంలో స్కూటీలో వెళ్తున్న ఓ యువతిని ఢీ కొట్టిన కారు.. అనంతరం ఆమెను 12 కిలోమీటర్ల మేర ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో 20 ఏండ్ల వయసున్న అంజలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. యువతిని కారు ఈడ్చుకెళ్లడాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కొత్త ఏడాది సందర్భంగా కొందరు స్నేహితులతో కలిసి పార్టీలో పాల్గొన్న అంజలి.. అనంతరం నిధి అనే అమ్మాయితో కలిసి స్కూటీలో అక్కడి నుంచి బయలు దేరింది. దారి మధ్యలో వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కిందపడిపోయిన నిధి స్వల్పగాయాలతో అక్కడి నుంచి భయంతో ఇంటికి చేరింది. అయితే అంజలి మాత్రం కారు చక్రాల కింద పడి మృతి చెందింది. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిధిని గుర్తించిన పోలీసులు ఆమె వాంగ్మూలం నమోదు చేశారు.

కాశీ నుంచి దిబ్రూగఢ్ వరకు నౌకాయానం

(మొదటి పేజీ తరువాయి) క్రూయిజ్ షిప్ పర్యాటకులకు ప్రపంచ వారసత్వ ప్రదేశాలతో సహా 50 వారసత్వ సంపదలుగా భావించే ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించడానికి అవకాశం కల్పిస్తోంది. దాంతో పాటు అదనంగా సుందర్బన్స్ డెల్టా, కజిరంగా నేషనల్ పార్క్‌తో సహా జాతీయ పార్కులు, అభయారణ్యాల గుండా కూడా ఈ షిప్ వెళ్ళనుంది. నదీ మార్గంలో సాగే ఈ నౌకా ప్రయాణం ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైనది కావడం విశేషం. గంగ, భాగీరథి, హుగ్లీ, బ్రహ్మపుత్ర, వెస్ట్ కోస్ట్ కెనాల్ వంటి 27 నదుల గుండా సాగనున్న ఈ క్రూయిజ్ మాదిరి నౌక.. ప్రపంచంలో ఇంత సుదీర్ఘమైన రివర్ క్రూయిజ్ మరొకటి లేదని ఇటీవలే ప్రధాని మోడీ వెల్లడించారు. దేశంలో నౌకా ప్రయాణ పర్యాటకం అభివృద్ధి చెందుతోందనడానికి ఇదే నిదర్శనమన్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను వరల్డ్ లాంగెస్ట్ రివర్ క్రూయిజ్ పేరుతో కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ గత కొన్ని రోజుల క్రితమే ట్వీట్ చేశారు. దాంతో పాటు ఈ గంగా విలాస్ పవిత్ర వారణాసి నుండి బంగ్లాదేశ్ మీదుగా దిబ్రూగఢ్ వరకు భారతదేశంలోని రెండు గొప్ప నదులైన గంగా, బ్రహ్మపుత్ర మీదుగా 4,000 కి.మీ. ప్రయాణించనుందని చెప్పారు. ముందుగా విడుదల చేసిన టైమ్ టేబుల్ ప్రకారం.. గంగా విలాస్ క్రూజ్ వారణాసి నుండి తన ప్రయాణాన్ని ప్రారంభించి, బక్సర్ , రామ్‌నగర్, ఘాజీపూర్ మీదుగా 8వ రోజు పాట్నా చేరుకుంటుంది. పాట్నా నుంచి కోల్‌కతాకు బయలుదేరి ఫరక్కా, ముర్షిదాబాద్ మీదుగా 20వ తేదీన పశ్చిమబెంగాల్ రాజధానికి చేరుకుంటుంది. మరుసటి రోజు ఢాకాకు బయలుదేరి బంగ్లాదేశ్ సరిహద్దులోకి ప్రవేశిస్తుంది. ఇది రాబోయే 15 రోజుల పాటు దేశ జలాల్లోనే ఉంటుంది. చివరగా.. ఇది సిబ్‌సాగర్ మీదుగా ప్రయాణించి దిబ్రూఘర్‌లో తన చివరి గమ్యస్థానానికి చేరుకోవడానికి ముందు గౌహతి ద్వారా భారతదేశానికి తిరిగి వస్తుంది. అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. గంగా విలాస్ -80 మంది ప్రయాణీకుల సామర్థ్యంతో 18 సూట్‌లు, అన్ని ఇతర అనుబంధ సౌకర్యాలతో కూడిన విలాసవంతమైన రివర్ క్రూయిజ్ నౌక. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రత్యేకమైన డిజైన్ తో కూడిన నౌకను నిర్మించినట్టు తెలుస్తోంది. అయితే ఈ క్రూయిజ్ లో ప్రతి క్షణాన్నీ ఆనందదాయకంగా మార్చడానికి సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు, జిమ్, స్పా, ఓపెన్ - ఎయిర్ అబ్జర్వేషన్ డెక్ లాంటి ఇతర సౌకర్యాలు ఉండనున్నాయి.

సాగర్ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం

(మొదటి పేజీ తరువాయి) సిబ్బందిని సమకూర్చిన తర్వాతే డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని మంత్రి జగదీష్ రెడ్డి చెప్పారు. విధుల పట్ల డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఫిర్యాదు చేస్తే తాము చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యమైన వైద్యం అందేలా చూస్తామన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేనంతగా తెలంగాణలో చాలా పథకాలు ప్రవేశపెడుతున్నామని మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. వైద్యం విషయంలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. డయాలసిస్ పేషెంట్లకు ఓ వైపు పెన్షన్ ఇస్తూ.. మరోవైపు వారు గ్రామాల నుంచి డయాలసిస్ కేంద్రాలకు వెళ్లడానికి ఉచిత బస్ పాస్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సేవలను డయాలసిస్ పేషెంట్లు వినియోగించుకోవాలని కోరారు.

బిఆర్ఎస్‌కు ఎపితో ఏం పని

(మొదటి పేజీ తరువాయి) అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో విపరీతమైన అలజడులు సృష్టించారని ఆరోపించారు. ఏపీలో కాపులను ఆకర్షించి... పవన్ కల్యాణ్)ను కంట్రోల్ చేయాలన్న ఆలోచన కేసీఆర్‌కు ఉందని అన్నారు. పవన్‌ను కంట్రోల్ చేయడం జగన్‌కే సాధ్యం కాలేదని చెప్పుకొచ్చారు. ర్యాలీలు, రోడ్ షోలు జరపకూడదని జగన్ ప్రభుత్వం చీకటి జీఓను తీసుకువచ్చిందని మండిపడ్డారు. రాజకీయ నాయకులు రోడ్లపైకి వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోకుండా అడ్డుకోవడం ఏంటని నిలదీశారు. జనంలోకి జగన్ రావడానికి భయపడుతున్నారని విష్ణుకుమార్ రాజు అన్నారు.

పంత్‌కు మరింత మెరుగైన చికిత్స

మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రోడ్డు ప్రమాదానికి గురైన రిషబ్‌పంత్‌ని తదుపరి చికిత్స కోసం ముంబైకి తరలిస్తున్నాము. నేను అతని తల్లితో మాట్లాడుతున్నాను. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి ఆమెకు చెబుతున్నాను' అని అన్నారు. ÷గా, డిసెంబర్ 30వ తేదీన డెహ్రాడూన్‌లో రిషబ్‌పంత్ కారు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. ఇటీవలే అతనికి డెహ్రాడూన్‌లోని మ్యాక్స్ ఆసుపత్రి వైద్యులు కాలిన గాయాలకు చిన్నపాటి ఎ÷-లాస్టిక్ సర్జరీ కూడా చేశారు.

ఎయిరిండియా విమానంలో అమానుషం

(మొదటి పేజీ తరువాయి)సంస్థ తెలిపింది. న్యూయార్క్ నుంచి న్యూఢిల్లీ బయల్దేరిన విమానంలో ఈ దారుణం జరిగింది. ప్రయాణికురాలిపై మూత్ర విసర్జన చేసిన ప్రయాణికుడిపై పోలీసులకు ఎయిరిండియా ఫిర్యాదు చేసింది. ఆయనను 'నో ఫ్లైల జాబితాలో పెట్టాలని సిఫారసు చేసింది. దీనిపై ప్రభుత్వ కమిటీ నిర్ణయం తీసుకోవలసి ఉంది. బాధితురాలు తన భయానక అనుభవాన్ని వివరిస్తూ టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్‌కు లేఖ రాశారు. భోజనం తర్వాత లైట్లను ఆర్పేశారని, ఆ సమయంలో నిందితుడు తన వద్దకు వచ్చి, ప్యాంట్ జిప్ విప్పి, తనపై మూత్ర విసర్జన చేశాడని తెలిపారు. అతను పూర్తిగా మద్యం మత్తులో ఉన్నాడని పేర్కొన్నారు. మూత్ర విసర్జన పూర్తయిన తర్వాత అతను తన మర్మాంగాలను బయటకు చూపించడం కొనసాగించినట్లు తెలిపారు. అతను కదలకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోమని అతనిని మిగిలిన ప్రయాణికులు మందలించారని తెలిపారు. అప్పుడు మూత్రమే అతను అక్కడి నుంచి కదిలాడని చెప్పారు. అతను మూత్ర విసర్జన చేయడంతో తాను ధరించిన వస్త్రాలు, షూస్, బ్యాగ్ తడిసిపోయాయని పేర్కొన్నారు. అనంతరం విమానం సిబ్బంది తనకు మరొక దుస్తుల జతను ఇచ్చారని, సీటుపై వేరొక షీట్స్ వేశారని చెప్పారు. ఆ వ్యక్తి ఢిల్లీ విమానాశ్రయంలో దిగిన తర్వాత ఎలాంటి అడ్డంకులు లేకుండా, స్వేచ్ఛగా వెళ్ళిపోయాడని ఈ లేఖలో పేర్కొన్నారు. చాలా సున్నితమైన, భయానకమైన పరిస్థితిని చక్కదిద్దడంలో సిబ్బంది చురుగ్గా వ్యవహరించలేదని తెలిపారు. ఈ లేఖను ఓ మీడియా సంస్థ బయటపెట్టడంతో ఈ దారుణం గురించి అందరికీ తెలిసింది.

లిక్కర్ స్కామ్‌లో ప్రవీణ్ పేరు నమోదు

(మొదటి పేజీ తరువాయి) హవాలా రూపంలో ఫై కంపెనీకి నిధులు మళ్లించినట్టు ఈడీ మెమోలో తెలిపింది. గతంలో ప్రవీణ్ కుమార్ ఇంట్లో సోదాలు చేసిన ఈడీ అధికారులు 24 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. సీఏ బుచ్చిబాబుకు ప్రవీణ్ సన్నిహితుడు.

హైదరాబాద్‌లో మళ్లీ ఐటీ దాడుల కలకలం

(మొదటి పేజీ తరువాయి) చోట్ల దాడులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కంపెనీకి సంబంధించిన అన్ని కార్యకలాపాలు, గతంలో లావాదేవీలు తదితర వివరాలను ఐటీ అధికారులు సేకరిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఎక్సెల్ కార్యాలయానికి భారీగా చేరుకున్న సిబ్బంది.. సోదాలు నిర్వహిస్తున్నారు. గతంలో ఇన్‌కమ్ టాక్స్‌కు సంబంధించి అవకతవకలు జరిగినట్లు సమాచారం.. దీంతోనే ఐటీ దాడులు జరుగుతున్నాయని తెలుస్తోంది. కాగా.. హైదరాబాద్‌లో ఇటీవలనే.. ఓ మంత్రి, పలువురు పారిశ్రామికవేత్తల ఇళ్లపై ఐటీ దాడులు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ఐటీ దాడుల వార్తల నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, రాజకీయ నాయకుల్లో టెన్షన్ నెలకొంది.

పుస్తకరూపంలో పిటి. రెడ్డి జీవితచరిత్ర



(మొదటి పేజీ తరువాయి) కవిత చెప్పారు. పిటి రెడ్డికి తగిన గుర్తింపు కోసం ప్రభుత్వం తరపున తమ వంతు ప్రయత్నం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. తెలంగాణ కళాకారులు ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా ఆర్ట్ మీద మరింత పట్టు సాధించవచ్చని ఎమ్మెల్సీ కవిత తెలియజేశారు.

ఎమ్మెల్యేల ఎర కేసులో ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి) కారణంగా చూపడం తగదని.. ఓ రాజకీయ పార్టీ నేతగా ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రపై సీఎం మాట్లాడారని చెప్పింది. ప్రభుత్వాలను అస్థిరపరిచే ప్రయత్నాలను దేశప్రజలకు తెలిపే ప్రయత్నమే సీఎం వ్యాఖ్యలని చెప్పింది. ఎఫ్ఐఆర్, పబ్లిక్ డొమైన్‌లో ఉన్న అంశాలపైనే సీఎం మాట్లాడారని తెలిపింది. మీడియా సమావేశంలో సీఎం వ్యాఖ్యలతో దర్యాప్తునకు సంబంధం లేదని ప్రభుత్వం తేల్చిచెప్పింది. ఎమ్మెల్యేల కొనుగోలుకు సంబంధించిన సీడీలు.. సీఎంకు ఎలా చేరాయో మిస్టరీగా ఉందనేది సంబంధం లేని అంశమని చెప్పింది. పిటిషన్‌లో ప్రతివాదిగా లేని సీఎం వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకోవడం తగదని వాపోయింది. సిట్ ఇప్పటివరకు చేసిన దర్యాప్తు రద్దు చేయాలని పిటిషనర్లే కోరలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. నిందితులకు దర్యాప్తు సంస్థలను ఎంచుకునే హక్కు ఉందని ప్రభుత్వం చెప్పింది. సిట్ పై ఆరోపణలు, అనుమానాలకు ఆధారాలేమిటో చూపలేదని సింగిల్ జడ్జి తీర్పు సరైంది కాదని పేర్కొంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర చేసిందనేది ఎఫ్ఐఆర్ సారాంశమని వివరించింది. రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆత్మవిశ్వాసం దెబ్బతీసేలా సింగిల్ జడ్జి తీర్పు ఉందని ప్రభుత్వం ఆరోపించింది. వీడియోలను మీడియా బయటపెట్టడం వల్ల నిందితులకు నష్టమనడం పొరపాటేనని తెలిపింది. చట్టానికి అనుగుణంగానే కేసు దర్యాప్తు సాగుతుందని చెప్పింది. ఇక నిందితులకు అభ్యంతరముంటే ఛార్జ్‌షీట్ వేశాక సవాల్ చేసుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది.

రైతు సమస్యలపై ఇక ముందు పోరాటం

(మొదటి పేజీ తరువాయి) అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హైదరాబాద్ బోయినపల్లిల్లో కాంగ్రెస్ శిక్షణాశిబిరాన్ని జెండా ఆవిష్కరించిన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ సరిహద్దులు ఆక్రమణలకు గురవుతున్నా ప్రధాని నరేంద్రమోడీ స్పందించడం లేదని టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. చైనా ఆక్రమణలను ప్రధాని పట్టించుకోవడం లేదన్నారు. దేశాన్ని కులం, మతం ఆధారంగా విడగొడుతున్నారని ఆరోపించారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్‌కు కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రధానిగా అవకాశం వచ్చినా సోనియాగాంధీ తీసుకోలేదని, దేశానికి మంచి నాయకత్వం అందించారని చెప్పారు. యూపీఏ హయాంలోనే పేదలకు ఉపయోగపడే చాలా పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. ఎముకలు కొరికే చలిని లెక్కచేయకుండా రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' చేస్తున్నారని చెప్పారు. దేశంలో విచ్ఛిన్నకర శక్తులకు భయపడ కుండా ప్రాణాలకు తెగించి యాత్ర చేస్తున్నారని అన్నారు. ప్రతి గడపను తట్టి రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజలకు చేరవేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ ప్రతిష్టను పెంచేలా సందేశాన్ని తీసుకెళ్ళాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులపై ఉందన్నారు. ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ వైఫల్యాలపై చార్జ్?షీట్ విడుదల చేస్తున్నామని టీపీసీసీ చీఫ్ రేవంత్?రెడ్డి పేర్కొన్నారు. నిపుణులు సూచనలతో భవిష్యత్ కార్యాచరణ రూపొందిద్దామన్నారు. తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతోందన్నారు. నిరంకుశ పరిస్థితుల నుంచి విముక్తి కల్పించేది కాంగ్రెస్ మాత్రమేనని.. బండ్లతోని, గుండ్లతోని అయ్యేది ఏం లేదని రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఓటరు జాబితాలో కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని రేవంత్ పేర్కొన్నారు. ధరణితో లక్షలాది మంది సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. దేశానికి మంచి నాయకత్వాన్ని సోనియా అందించారన్నారు. ఎముకలు కొరికే చలిలో సైతం రాహుల్ జోడో యాత్ర చేస్తున్నారని కొనియాడారు. జనవరి 26న జెండా ఎగరేయడంతో బాధ్యత తీరలేదన్నారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ప్రతి గడపకు రాహుల్‌గాంధీ సందేశాన్ని చేరవేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దేశం కోసం కాంగ్రెస్ ఎంతో త్యాగం చేసిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీని చంపిన గాడ్సే భావజాలం కలిగింది బీజేపీ అని వ్యాఖ్యలు చేశారు. మోదీ పాలనలో దేశ ప్రజల దుస్థితిని తెలియచెప్పేందుకే రాహుల్ భారత్ జోడోయాత్ర అని చెప్పుకొచ్చారు. రాహుల్ జోడో యాత్ర ఉద్దేశాల్ని గడప గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 2003 వైఎస్సార్ పాదయాత్ర ఒక సంచలనమని... నాడు ఇందిరమ్మ రాజ్యం తెస్తానని వైఎస్సార్ బయలుదేరారని గుర్తుచేశారు. వైఎస్సార్ పాదయాత్రతో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. తతలాంటి ఎంతోమంది వైఎస్సార్ పాదయాత్రలో భాగస్వామ్యమయ్యామని భట్టి విక్రమార్క తెలిపారు అయితే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయులు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి మరోసారి షాకిచ్చారు. టీపీసీసీ అధ్వర్యంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమానికి సీనియర్లు గైర్హాజరయ్యారు. పార్టీ అధిష్ఠానం ఆదేశించినప్పటికీ పార్టీ సీనియర్ నేతలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మధుయాష్కి, వీహెచ్ హనుమంత రావు, శ్రీధర్ బాబు, జగ్గారెడ్డి, దామోదర రాజనర్సింహ, మహేశ్వర్ రెడ్డి.. శిక్షణా కార్యక్రమానికి దుమ్మా కొట్టారు. రేవంత్ రెడ్డి వ్యతిరేక వర్గంగా ముద్రపడినవారిలో భట్టి విక్రమార్క, కోదండ రెడ్డి మాత్రమే ఈ సమావేశానికి హాజరయ్యారు. కాగా, గత నెల 17న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నివాసంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ప్రేమ్ సాగర్ రావు, జగ్గారెడ్డి, మధుయాష్కీ, కోదండరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కోదండరెడ్డి భేటీ అయిన విషయం తెలిసిందే. సీనియర్లపై కోవర్టులనే ముద్ర వేస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా గళం విప్పారు. పార్టీలో వలస వచ్చిన వాళ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అసలైన ఒరిజినల్ కాంగ్రెస్ తమదనని, వలస వచ్చిన నాయకులతో పోరాటం చేస్తామని స్పష్టం చేసిన విషయం విధితమే.

కోలుకుంటున్న క్రికెటర్ రిషబ్ పంత్

మెరుగైన వైద్యం కోసం లండన్ తరలించే యోచన

ముంబై, జనవరి 4 (సమ సమాజం): స్టార్ క్రికెటర్ రిషబ్‌పంత్ రోడ్డు ప్రమాదం నుంచి కోలుకుంటున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పంత్ ప్రస్తుతం డెహ్రాడూన్ మ్యాక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే పంత్‌కు అక్కడి వైద్యులు పలు సర్జరీలు చేశారు. కాగా, క్రికెటర్ ఆరోగ్య పరిస్థితిపై ఢిల్లీ క్రికెట్ సంఘం డైరెక్టర్ శ్యామ్ శర్మ తాజాగా వివరాలు వెల్లడించారు. పంత్ ఆరోగ్యం ప్రస్తుతానికి నిలకడగానే ఉన్నట్లు చెప్పారు. అయితే, మెరుగైన చికిత్స కోసం పంత్‌ను బీసీసీఐ యూకేకి తరలించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. పంత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. మెరుగైన చికిత్స కోసం పంత్‌ను ఇవాళ ముంబయికి తరలిస్తున్నాం. అతని ఆరోగ్య పరిస్థితిని బీసీసీఐ కార్యదర్శి జైషా ఎప్పటి కప్పుడు నిశితంగా గమనిస్తున్నారు. పంత్‌కు మెరుగైన చికిత్స కోసం విదేశాలకు తరలించే యోచలో బీసీసీఐ ఉంది. అతన్ని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) లేదా అమెరికాకు తరలించే అవకాశం ఉంది' అని శర్మ తెలిపారు. నెల 30వ తేదీన ఢిల్లీ నుంచి రోర్కీ వెళ్తుండగా అతను ప్రయాణిస్తున్న కారు జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీ కొట్టింది. ప్రమాదం తర్వాత కారులో మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన పంత్ వెంటనే కారు అద్దాలు పగులగొట్టి బయటకు దూకేసి ప్రాణాలు కాపాడుకున్నాడు. ప్రస్తుతం అతను డెహ్రాడూన్‌లోని మ్యాక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఫిబ్రవరి 11న ఫార్ములా రేస్

టికెట్ విక్రయం ప్రారంభం

హైదరాబాద్, జనవరి 4 (సమ సమాజం): ఫార్ములా ఈ రేస్ పోటీలకు హైదరాబాద్ నగర్ సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 11న ప్రారంభం కాబోయే ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించిన టికెట్లను బుక్ మై షోలో విడుదల చేశారు. ఈ టికెట్ల విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ హాజరయ్యారు. రూ. 1000 నుంచి రూ. 10 వేల వరకు టికెట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా 22,500 టికెట్లను విక్రయించనున్నారు. రూ. 1000కు గ్రాండ్ స్టాండ్, రూ. 3,500కు ఛార్జ్ గ్రాండ్ స్టాండ్, రూ. 6 వేలకు ప్రీమియం గ్రాండ్ స్టాండ్, రూ. 10 వేలకు ఏస్ గ్రాండ్ స్టాండ్ టికెట్లను విక్రయించ నున్నారు. అయితే ఫిబ్రవరి 11న ఫార్ములా ఈ రేస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో 10వ తేదీన ప్రాక్టీస్ రేసింగ్ నిర్వహించనున్నారు. ఈ రేస్‌లో 11 దేశాల నుంచి మొత్తం 22 మంది డ్రైవర్లు పాల్గొంటున్నారు. రేస్ నిర్వహణ కోసం హుస్సేన్ సాగర్ తీరాన 18 మలుపులతో 2.8 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. గత నెలలో ఇండియన్ రేసింగ్ లీగ్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే.

బౌలర్ ఉమ్రాన్ మాలిక్ రికార్డు

వేగవంతమైన బాల్ వేసిన బౌలర్‌గా గుర్తింపు

ముంబై, జనవరి 4 (సమ సమాజం): టీమిండియా బౌలర్ ఉమ్రాన్ మాలిక్ రికార్డు సృష్టించాడు. టీమిండియా తరఫున అత్యధిక వేగవంతమైన బాల్ వేసిన బౌలర్‌గా ఉమ్రాన్ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో బుమ్రా, షమీ, నవ్‌దీప్ సైనీ రికార్డులను ఉమ్రాన్ అధిగమించాడు. బుమ్రా గంటకు 153.36 కి.మీ వేగంతో టాప్‌లో ఉండగా.. షమీ 153.3 కి. మీ వేగంతో రెండో స్థానంలో.. నవ్‌దీప్ సైనీ గంటకు 152.85 కి.మీ మూడు స్థానంలో ఉన్నారు. అయితే ఉమ్రాన్ ప్రస్తుతం అధిగమించాడు. లంకతో జరిగిన తొలి టీ20లో గంటకు 155 కిలో మీటర్ల వేగంతో బౌలింగ్ వేసి మ్యాచ్ ను మలుపుతిప్పాడు. ఫస్ట్ టీ20లో ఉమ్రాన్ మాలిక్ కీలకమైన రెండు వికెట్లు పడగొట్టాడు. క్రీజులో పాతుకుపోయిన శ్రీలంక కెప్టెన్ దసన్ షనకను ఫాస్టెస్ట్ డెలవరీతో పెవీలియన్ చేర్చాడు.

సెలక్షన్ కమిటీని ప్రకటించనున్న బిసిసిఐ

క్రికెట్ అడ్వైజరీ కమిటీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

ముంబై, జనవరి 4 (సమ సమాజం): భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు త్వరలో సెలక్షన్ కమిటీని ప్రకటించే అవకాశం ఉన్నది. ఇందు కోసం క్రికెట్ అడ్వైజరీ కమిటీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలను ప్రారంభించింది. సమాచారం ప్రకారం.. అజయ్ రాత్రా, అమయ్ ఖుర్సియా, ఎస్ శరత్ తదితర మాజీ ఆటగాళ్లు సెలక్షన్ కమిటీలో చోటుకోసం పోటీపడుతున్నారు. అలాగే సీఏసీ చేతన్ శర్మ, హర్విందర్ సింగ్‌లను సైతం ఇంటర్వ్యూ చేసింది. సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా చేతన్ శర్మను తిరిగి తీసుకోవడం ఖాయమన్నట్లు వార్తలు వస్తున్నాయి. హర్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులు ప్యానెల్ ముందు ప్రజెంటేషన్ ఇవ్వగా.. ఈ వారంలో బోర్డుకు సీఏసీ సిఫారసులను అందించనున్నారు. సెలక్షన్ కమిటీకి పోటీపడుతున్న అభ్యర్థుల్లో ఈస్ట్‌జోన్‌కు చెందిన మాజీ భారత ఓపెనర్ ఎస్ఎస్‌దాస్ సైతం ఉన్నారు. సౌత్ జోన్ నుంచి సునీల్ జోషి స్థానంలో తమిళనాడు మాజీ బ్యాట్స్‌మెన్ శరత్ గట్టిపోటీ ఇస్తున్నాడు. ఇక ఈస్ట్‌జోన్ నుంచి దేబాశిష్ మొహంతి స్థానంలో దాస్‌ను ఎంపికయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. దేబాశిష్, శరత్ కలిసి భారత్, ఒడిశా తరఫున క్రికెట్ ఆడారు. మరో వైపు ఖాళీగా ఉన్న వెస్ట్‌జోన్ స్థానాన్ని సైతం భర్తీ చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా గతేడాది చివరలో ఐసీసీ టీ20 వరల్డ్‌లో భారత జట్టు ప్రదర్శనపై ఇటీవల బీసీసీఐ సమీక్షించిన విషయం తెలిసిందే. ఈ భేటీలో చేతన్ శర్మను సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా కొనసాగించేందుకు నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రపంచకప్‌కు సంబంధించి రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. పొట్టి కప్‌లో భారత జట్టు పేలవ ప్రదర్శనతో చేతన్ శర్మ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీపై బీసీసీఐ వేటు వేసింది. చివరిసారిగా సెలక్షన్ కమిటీ శ్రీలంకతో జరిగే సిరీస్‌కు జట్టును ఎంపిక చేసింది. భారతజట్టు పాల్గొనే తర్వాతి సిరీస్‌కు ముందు కొత్త సెలక్షన్ కమిటీని ప్రకటించాలని బీసీసీఐ భావిస్తున్నది.

తొలి ట్వంటీ ట్వంటీలో రాణించిన కుర్రాళ్లు

అక్షర పటేల్ కట్టుబిట్టమైన బౌలింగ్

చివరి ఓవర్‌లో కట్టడి చేసిన అక్షర్

ఒత్తిడి అధిగమించేందుకే ఛాన్స్ ఇచ్చానన్న పాండ్యా

ముంబై, జనవరి 4 (సమ సమాజం): వాంఖడే స్టేడియం వేదికగా మంగళవారం రాత్రి జరిగిన టీమిండియా, శ్రీలంక తొలి టీ20 ఫైనల్ మ్యాచ్‌ను తలపించింది. ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో టీమిండియా రెండు పరుగుల తేడాతో లంకపై విజయం సాధించింది. శ్రీలంక ఆటగాళ్లు గెలుపు కోసం చివరి వరకూ పోరాడిన తీరు ఆద్యంతం ఆకట్టుకుంది. శ్రీలంక టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడంతో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 160 పరుగులకు ఆలౌట్ అయింది. టీమిండియా బౌలర్లు రాణించడంతో మ్యాచ్ మన జట్టు వశమైంది. ఉత్కంఠగా జరిగిన మ్యాచ్ లో చివరి ఓవర్ లో శ్రీలంక విజయానికి 13 పరుగులు అవసరమయ్యాయి. అయితే కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఆ ఓవర్‌ను స్పిన్నర్ అక్షర్ పటేల్‌కు ఇచ్చాడు. చివరి ఓవర్ ను అద్భుతంగా వేసిన అక్షర్..10 పరుగులే ఇవ్వడంతో టీమిండియా విజయాన్నందుకుంది. టీ20 డెబ్యూ మ్యాచ్‌లో శివమ్ మావి అదరగొట్టాడు. 4 ఓవర్లు బౌలింగ్ చేసి 22 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీశాడు. శ్రీలంకను శివమ్ మావి దెబ్బ కొట్టాడని చెప్పక తప్పదు. ఉమ్రాన్ మాలిక్ కూడా 4 ఓవర్లకు 27 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. హర్షల్ పటేల్ 41 పరుగులు ఇచ్చినప్పటికీ 2 వికెట్లతో ఫర్వాలేదనిపించాడు. 41 పరుగులతో రాణించిన దీపక్ హుడాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది. ఇకపోతే ఈ మ్యాచ్‌లో కుర్రాళ్లు బాగా రాణించారు. లంకతో జరిగిన మ్యాచ్ లో చివరి ఓవర్‌ను అక్షర్ పటేల్‌కు ఇవ్వడంపై కెప్టెన్ హార్దిక్ పాండ్య స్పష్టత ఇచ్చాడు. ఒత్తిడి పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో తెలియాలనే చివరి ఓవర్‌ను అక్షర్ చేత వేయించానని తెలిపాడు. ఈ అనుభవం మెగా టోర్నీల్లో ఉపయోగపడాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాండ్యా స్పష్టం చేశాడు. ద్వైపాక్షిక సిరీస్‌ల్లో తాము అద్భుతంగా రాణిస్తామని...అందుకే తమకు తామే సవాల్ చేసుకుంటున్నామన్నాడు. అయితే కాళ్లకు తిమ్మిర్లు మాత్రమే వచ్చాయన్నాడు. త చూసుకుంటానని పాండ్య పేర్కొన్నాడు.

ఇరాన్ చెస్ ప్లేయర్ సారా ఖాదిమ్‌కు బెదిరింపులు

హిజాబ్ ధరించకపోవడంతో కొందరు ఫోన్ కాల్స్

న్యూఢిల్లీ, జనవరి 4 (సమ సమాజం): ఇరాన్‌కు చెందిన చెస్ ప్లేయర్ సారా ఖాదిమ్‌కు బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయి. కొందరు ఆకతాయిలు వెంటనే ఇరాన్‌కు తిరిగి రావాలని డిమాండ్ చేస్తుండగా.. మరికొందరేమో ఇరాన్ వస్తే అంతు చూస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. సారా ఖాదిమ్ తల్లిదండ్రులకు కూడా ఇదే మాదిరి బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే, ఈ వ్యవహారంపై ఇరాన్ విదేశాంగ శాఖ స్పందించలేదు. బెదిరింపు ఫోన్ కాల్స్ రావడంతో కజక్ పోలీసుల సహకారంతో చెస్ ఆటగాళ్లకు భద్రత కల్పించేందుకు టోర్నమెంట్ నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు. ఖదెంలోని హోటల్ గది వెలుపల నలుగురు అంగరక్షకులను కజక్ పోలీసులు నియమించారు. ఇరాన్‌కు చెందిన స్టార్ చెస్ ప్లేయర్ సారా ఖాదిమ్ ప్రస్తుతం కజకిస్తాన్‌లోని ప్రపంచ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో ఆడుతున్నది. అయితే, చెస్ టేబుల్‌పై ఆమె తలకు హిజాబ్ ధరించకుండా కూర్చుండి ఆడుతున్న ఫొటోలు మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. దాంతో ఆమెకు బెదిరింపు కాల్స్ మొదలయ్యాయి. హిజాబ్ ధరించకుండా చెస్ పోటీల్లో ఎలా పాల్గొంటామని ఆకతాయిలు హెచ్చరిస్తున్నారు. పోటీలను అర్ధాంతరంగా ముగించి వెంటనే స్వదేశానికి రావాలని కొందరు హెచ్చరిస్తుండగా.. మరికొందరేమో ఇక్కడికి వస్తే నీ అంతు చూస్తామని బెదిరిస్తున్నారు. సారా ఖాదిమ్ తల్లిదండ్రులకు కూడా ఇదే మాదిరి బెదిరింపు కాల్స్ వస్తుండటంతో వారు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తున్నది. బెదిరింపుల నేపథ్యంలో సారా ఖాదిమ్ భయంతో ఉన్నట్లు కనిపిస్తున్నదని, భర్త, పిల్లలతో కలిసి స్పెయిన్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు స్పానిష్ వార్తాపత్రిక తన కథనంలో తెలిపింది. అయితే, స్పెయిన్‌లో కుటుంబంతో నివసించడమా లేదా ఆశ్రయం పొందడమా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. సారా ఖాదిమ్ దంపతులు స్పెయిన్‌లో ఒక ఇంటిని కొనుగోలు చేసినట్లు తెలుస్తున్నది.

చలన చిత్రం

పుష్ప-2పై తొలగిని సస్పెన్స్

పుష్ప-2 పై ఇంతవరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేకుపోగా..సరైన పోస్టర్ కూడా విడుదల చేయలేదు. పుష్ప సినిమా షూటింగ్ ఎప్పుడు పూర్తి చేస్తారు అలాగే సినిమా ఎప్పుడు వస్తుంది అని వివరాలు ఏవి కూడా ఇంకా చెప్పడంలేదు. కానీ దర్శకుడు సుకుమార్ మాత్రం ఇప్పటికే షూటింగ్ మొదలుపెట్టినట్లుగా కొన్ని కథనాలు అయితే వెలువడుతున్నాయి. ఇక అల్లు అర్జున్ కూడా ఈ సినిమా షూటింగ్ కోసం వీలైనంత ఎక్కువ సమయం తీసుకునే పూర్తి చేయాలని అనుకుంటున్నాడు. ఎందుకంటే పుష్ప మొదటి భాగానికి సంబంధించిన పొరపాట్లు మళ్లీ జరగకుండా చూసుకోవాలని కూడా ఆలోచిస్తున్నారు. ఇక పుష్ప సినిమాకు సంబంధించిన అప్డేట్ విషయంలో ఇటీవల ఒక నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అసలైతే ఇండియాలో అవతార్ 2 సినిమా విడుదలతో పాటు పుష్ప 2 సినిమాకు సంబంధించిన ఒక ఫస్ట్ గ్లిమ్స్ కూడా విడుదల చేయాలని అనుకున్నారు. కానీ అప్పుడు కుదరలేదు ఇక న్యూయార్ కైనా అప్డేట్ ఇస్తారేమో అనుకుంటే అప్పుడు కూడా వీలుపడలేదు. ఇక ఇప్పుడు సంక్రాంతి ఫెస్టివల్ లో మాత్రం తప్పకుండా పుష్ప 2 సినిమాకు సంబంధించిన అప్డేట్ ఇవ్వాలని సుకుమార్ డిసైడ్ అయినట్లుగా తెలుస్తోంది. అన్ని భాషల వారికి కనెక్ట్ అయ్యే విధంగా అదిరిపోయేలా ఒక ఫస్ట్ గ్లింప్స్ రెడీ చేసినట్లుగా టాక్ అయితే వినిపిస్తోంది. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాలి అంటే అధికారికంగా మరో క్లారిటీ వచ్చేవరకు ఆగాల్సిందే. మొదటి పార్ట్ కంటే ఈ సినిమా కోసం ఎక్కువ స్థాయిలో మైత్రి మూవీ మేకర్స్ బ్జడెట్ కేటాయించింది. ఇక సినిమాను

పాప్‌కార్న్ మూవీ ట్రైలర్ లాంచ్

సినీ నటుడు నాగార్జున పాప్‌కార్న్ మూవీ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఈ సినిమాలో హీరో, హీరోయిన్ గా సాయిరోనక్, అవికా గోర్ నటించారు. సినిమాట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో అవికా గోర్ ఎమోషనల్ అయ్యింది. నాగార్జున ముందు కన్నీరు పెట్టుకుంది. 'నేను ముంబై నుంచి వచ్చా. నన్ను సొంత ఫ్యామిలీ మెంబర్ గా తెలుగు అభిమానులు ఆదరించారు. సినీ ఇండస్ట్రీలో రాణించడం అంతా ఈజీ కాదు' అంటూ అవికా గోర్ కామెంట్స్ చేశారు. పదేళ్ల క్రితం ఒక స్టూడియో చూడ్డానికి బ్రెజిల్ లోని రియోకి వెళ్లినట్లు నాగార్జున తెలిపారు. స్పానిష్ భాషలో ఉన్న ఒక బోర్డ్ చూశానని, అప్పుడే అవికా గోర్ ను చూసినట్లు చెప్పారు. చిన్నారి పెళ్లికూతురు సూపర్ డూపర్ సీరియల్ అని, 128 దేశాల్లో ఆ సీరియల్ రిలీజ్ అయిందన్నారు. అవికా గోర్ ఎప్పుడో పాన్ వరల్డ్ స్టార్ అని ప్రశంసించారు. కజకిస్థాన్ లో రెండు సినిమాల్లో ఆమె నటించిందన్నారు. ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 10వ తేదీన సినిమా విడుదల చేస్తామని నిర్మాత భోగేంద్ర గుప్తా తెలిపారు.

విజయ్ సినిమాను పట్టాలెక్కించే పనిలో లోకేశ్ కనగరాజు

ఫలితం ఎలా ఉన్నా విజయ్ మాత్రం వరుసగా సినిమాలను సెట్స్ మీదకు తీసుకెళ్తున్నాడు. గతేడాది 'బీస్ట్'తో అభిమానులను నిరాశపరిచిన విజయ్.. ఈ ఏడాది 'వారసుడు'తో ఎలాగైనా మంచి కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నాడు. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. ఈ సినిమా విడుదల కాకముందే.. లోకేష్ సినిమాను సెట్స్‌మీదకు తీసుకెళ్ళాడు. ఇటీవలే షూటింగ్ కూడా ప్రారంభమైంది. మాస్టర్ తర్వాత వీరిద్దరి కలిసి చేస్తు÷-న్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమా అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తమిళ డైరెక్టర్ మిస్కిన్ ఓ కీలకపాత్ర పోషించనున్నాడట. అందుకోసం మిస్కిన్ 22రోజులు కాల్షీట్లు ఇచ్చాడట. ఇక విక్రమ్ వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత తెరకెక్కు తున్న సినిమా కావడంతో లోకేష్ ఈ సినిమాపై ఫుల్ ఫోకస్ పెడుతున్నాడట. ఏ విషయంలోనూ కాంప్రమైజ్ అవ్వడం లేదట. ముఖ్యంగా నటీనటుల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నా డట. రోల్‌కు సరిపోయే వాళ్ళనే ఎంపిక చేస్తున్నాడట. ఇప్పటికే గౌతమ్ మీనన్, సంజయ్ దత్, ప్రథ్వీరాజ్, నివిన్ పాలీ వంటి ఆయా ఇండస్ట్రీల్రో టాప్ నటులుగా కొనసాగుతున్న వాళ్ళను ఎంపిక చేశాడు. రోజు రోజుకు ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకులలో అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ సినిమా ముంబై బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కనుందట. సంజయ్ దత్ ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రను పోషిస్తున్నాడని టాక్. విక్రమ్‌తో విధ్వంసం సృష్టించిన లోకేష్ కనగరాజు.. ఈ చిత్రంతో ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాడో అని ప్రేక్షకులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో విజయ్‌కు జోడీగా త్రిష నటిస్తుంది

మెగా అభిమానులకు పండగ..వాల్తేరు వీరయ్య

మెగా అభిమానులతో పాటు ప్రేక్షకులు కూడా ఎంతగానో ఎదురు చూస్తున్న చిత్రం 'వాల్తేరు వీరయ్య' సినిమాపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. చాలాకాలం తర్వాత చిరు నుండి వస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ కానుండటంతో ప్రేక్షకులలో విపరీతమైన అంచనాలు నెలకొన్నాయి. అదీ కాకుండా మాస్ మహరాజా రవితేజ కీలకపాత్ర పోషించడంతో సినిమాపై మంచి బజ్ ఏర్పడింది. ఇప్పటికే మేకర్స్ రిలీజైన పాటలు, టీజర్‌లకు విశేష స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో చిరు గత సినిమాల ఫలితంతో సంబంధంలేకుండా ఈ సినిమా ప్రీ బుకింగ్స్‌తో సంచలనం సృష్టిస్తుంది. రిలీజ్‌కు పది రోజులుండగానే ఈ రేంజ్‌లో టిక్కెట్స్ అమ్ముడవుతున్నాయంటే మెగాస్టార్ క్రేజ్ ఎలా ఉందో తెలుస్తుంది. ప్రస్తుతం చిత్రబృందం ప్రమోషన్‌లో బిజీ బిజీగా గడుపుతున్నారు. ఇటీవలే ప్రీ రిలీజ్ రేంజ్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి చిత్రయూనిట్ మొత్తం సినిమా గురించి మాట్లాడారు. త్వరలోనే ఈ సినిమా ట్రైలర్ డేట్‌ను ప్రకటించనున్నారు. తాజాగా ఈ సినిమా సెన్సార్‌ను కూడా పూర్తి చేసుకుంది. సెన్సార్ ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికేట్ జారీ చేసింది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో చిరంజీవి యూనియన్ లీడర్‌గా కనిపించనున్నట్లు టాక్. చిరకు జోడీగా శృతి హాసన్ నటిస్తుంది. రవితేజ పోలీస్ అధికారిగా కీలకపాత్ర పోషిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in